నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 04, మార్చి, 2026 పేజీలు: 04


4 లో

## వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం


4 లో

# ఘనంగా సాంప్రదాయబద్ధంగా హోళీ వేడుకలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలు

హోలీ పండుగ రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 3

మహబూబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ శాఖ, హోలీ



వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల

## అమ్మపల్లి శ్రీనన్నకు బ్రెయిన్ స్ట్రోక్

-ఆసుపత్రిలో దగ్గరుండి శస్త్ర చికిత్స చేయించిన రావుల


-ఆసుపత్రికి వెళ్లి కండిషన్ తెలుసుకొని కుటుంబీకులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

-పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:





పెద్దమందడి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాసరెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ లోని సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం ఉదయం తన స్వగ్రామమైన అమ్మపల్లిలో స్వల్ప అస్వస్థతకు గురికాగా వెంటనే స్థానిక ఆర్ఎంపి వైద్యుడి సలహా మేరకు హుటాహుటిన హైదరాబాద్ సిటీ న్యూరో ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ కు గురైనట్లు నిర్ధారించారు. వెంటనే శస్త్ర చికిత్స చేయాలని వారి కుటుంబ సభ్యులకు వైద్యులు తెలపడంతో వారు మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డికి సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే ఆసుపత్రికి చేరుకొని వైద్యులతో మాట్లాడి దగ్గరుండి శస్త్ర చికిత్స చేయించడంతో పెద్ద ప్రమాదం తప్పిందని వారన్నారు. ఈ మేరకు మంగళవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు జగదీశ్వర రెడ్డి, పెద్దమందడి మండలానికి చెందిన బంధుమిత్రులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దమందడి మండలంలోనే పార్టీలకు అతీతంగా మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న శ్రీనివాసరెడ్డి త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షించారు.



KENDRIYA VIDYALAYA SANGATHAN
Under Ministry of Education, Govt. of India
Head quarters, New Delhi
Website: www.kvsangathan.nic.in

Comp No.: 30810
F.No.11072-6(TELA)/2025-Admn.I/ 2 ... दिनांक 03.03.2026

**OFFICE ORDER**

Kendriya Vidyalaya Sangathan vide office-order dated 03.10.2025, conveyed the approval of Government of India, for establishing 57 new Kendriya Vidyalayas under Civil Defence Sector with the stipulation that the sponsoring authority concerned is required to transfer the identified demarcated land and also to give possession of the temporary accommodation to KVS prior to opening of the new Kendriya Vidyalaya. **Kendriya Vidyalaya Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana in Parliamentary Constituency- Nagarkurnool** is one of the 57 new Kendriya Vidyalayas sanctioned in October 2025.

Since the land in the matter of this Kendriya Vidyalaya has been transferred by the Sponsoring Authority in favour of Kendriya Vidyalaya Sangathan and temporary accommodation has been found suitable, sanction is hereby conveyed to start a new Kendriya Vidyalaya under Civil Sector with effect from the session 2026-27 at the following location:

| S. No. | Name of Kendriya Vidyalaya | Kendriya Vidyalaya will be made functional during Academic Year 2026-27 at: |
|---|---|---|
| 1. | Kendriya Vidyalaya, Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana | Government Youth Training Center (YTC) Building, Rajapeta Village, Mandal & Distt. Wanaparthy, Telangana-509381 |

The above Vidyalaya will start functioning from Balvatika I to III, class I to V (single section in each class) and thereafter will grow consequently based on feasibility as per approval.

The admission process may be completed according to the schedule of admission prescribed for the academic year 2026-27 after completion of all pending formalities of taking over of land and temporary accommodation.

(Deepesh Gehlot)
Additional Commissioner (Admn.)


2 లో

## వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు

-ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గం విద్యాపరంగా క్రీడల పరంగా రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందేలా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎంపీ మల్లు రవితో కలిసి

# గుర్తూరు శివారులో కోడిపందాలపై పోలీసుల దాడి

## నలుగురు అరెస్ట్... నగదు, కోళ్లు, వాహనాల స్వాధీనం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 3

తొర్రూర్: మండల పరిధిలోని గుర్తూరు గ్రామ శివారులో మామిడి తోటలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు నిర్వాహకులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కోడిపందాలు నిర్వహిస్తున్న వారిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ. 65,400 నగదు, 17 కోళ్లు, 4 సెల్‌ఫోన్లు, 3 మోటార్‌సైకిళ్లు ఒక బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో మరికొంతమంది నిందితులు పరారీలో ఉన్నట్లు సమాచారం.

ఈ కేసులో అరెస్టైనవారిలో తార్ సింగ్ భాయ్ తండా సమీపంలో ఇటుక బట్టీ నిర్వహిస్తున్న గుంజ వెంకటేష్ తొర్రూర్ నివాసులు అల్లం హుస్సేన్, అల్లం ప్రసాద్, కిన్నెర సారయ్య ఉన్నారు.

ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పరారీలో ఉన్న మిగతా నిందితులను గుర్తించి పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.



# ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు

### ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి

### ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే

### పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే

### ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి

### నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లియర్ చేయాల్సిందే

### 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ

### ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి

### అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి..కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి.. పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించుకోవాలి

నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి.. మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగ బోతుంది.. జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశు భ్రంగా కావాల్సిందే.. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి ఈ కార్యక్రమం లో పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు

శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.. ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.



# యువత మద్యం తాగి వాహనాలు నడపరాదు

### -మఫ్టీలో పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి వినూత్న ప్రయత్నం


పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

యువత మద్యం తాగి వాహనాలు నడుపుతూ జీవితాలను చిత్తు చేసుకోవద్దని పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి తన సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనంపై మఫ్టీలో పర్యటించారు. రాత్రి వేళలో మద్యం సేవించి మోటార్ సైకిళ్లు నడుపుతున్న పలువురు యువత పట్టుకొని స్టేషన్ కు తరలించారు. మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు

### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:


KENDRIYA VIDYALAYA SANGATHAN
Under Ministry of Education, Govt. of India
Head quarters, New Delhi

OFFICE ORDER

| Name of Kendriya Vidyalaya | Kendriya Vidyalaya will be made functional during Academic Year 2026-27 at: |
| --- | --- |
| Kendriya Vidyalaya, Nagavaram Shivar, Distt. Wanaparthy, Telangana | Government Youth Training Center (YTC) Building, Rajapeta Village, Mandal & Distt. Wanaparthy, Telangana |

(Deepesh Gehlot)
Additional Commissioner (Admn.)

వనపర్తి జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరైనట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గం విద్యాపరంగా క్రీడల పరంగా రాష్ట్రస్థాయిలోనే గుర్తింపు పొందేలా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎంపీ మల్లు రవితో కలిసి పాఠశాల మంజూరుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. నాగవరం శివారులో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ లో వచ్చే ఏడాది 2026-27 విద్యా సంవత్సరం నుండి తరగతులు కొనసాగించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుతో నిరుపేద విద్యార్థులకు నాణ్యవంతమైన విద్యా బోధన అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల మంజూరు పట్ల భారత ప్రధాని నరేంద్ర మోడీ, యూనియన్ మినిస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ గారికి, సీఎం రేవంత్ రెడ్డికి, ఎంపీ మల్లు రవి, కలెక్టర్ ఆదర్శ్ సురభి లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హోలీ వేడుకల్లో ఎమ్మెల్సీ దంపతులు

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 3

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి స్వగ్రామంలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ దంపతులు చిన్నారులు, మున్సిపాలిటీ కార్మికులతో కలిసి హోలీ సంబరాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. చిన్నారులు రంగులను చల్లుకుంటూ హోలీ వేడుకలను హోరెత్తించారు. వారి ఇంటి వెళ్లి చిన్నారులు రంగులు పోస్తూ హోలీ వేడుకను అంగరంగ వైభవంగా జరుపుకొని ఆనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడు పై సాధించిన విజయంకు ప్రతీక గా చిన్న, పెద్ద అని తేడా లేకుండా హోలీ వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. ఈ రంగుల పండుగ హోలీ అందరికి సరికొత్త ఆనందాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. రంగులు చల్లుకునేటప్పుడు ఇతరులకు ఇబ్బందిగా మారకుండా చూసుకోవలన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ పండుగను హుందాగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.








## రాహుల్ తో శివసేన కుటుంబీకుల ఆత్మీయ కలయిక

### -శివసేన తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో ముచ్చట్లు

### -ఆనందం వ్యక్తం చేసిన శివసేన కుటుంబ సభ్యులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

ఏఐసీసీ అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, వనపర్తి డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన డిసిసి అధ్యక్షుల కోసం వికారాబాద్ జిల్లా అనంతగిరి పర్యాటక ప్రాంతంలో గత పది రోజులుగా ఏర్పాటు చేసిన "సంఘటన సృజన్ అభియాన్" ముగింపు శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివసేనారెడ్డి తల్లిదండ్రులతో పాటు భార్యా పిల్లలతో కలిసి రాహుల్ తో ఫోటో దిగి ఆనందం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శివసేన రెడ్డి తల్లిదండ్రులతోపాటు భార్యా పిల్లలను రాహుల్ గాంధీ ఆత్మీయంగా పలకరించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్రంలో క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అంశాలపై చర్చించారు. అలాగే జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేసే దిశగా కృషి చేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మాతృవియోగం

### -సంతాపం వ్యక్తం చేసిన రావుల, నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిలు జైపాల్ యాదవ్ కు ఫోన్ చేసి సంతాపం వ్యక్తం చేశారు. జైపాల్ యాదవ్ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మంగమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు.



## నాగ్సాన్ పల్లి గ్రామంలో హోలీ సంబరాలు

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 3

సదాశివపేట మండలంలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో సర్పంచ్ కాశీపురం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. గ్రామంలో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలడి ప్రశాంత్, వార్డు సభ్యులు రవి, ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నర్సింలు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో కౌన్సిలర్ జన్మదిన వేడుకలు



ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 3

బుధవారం నాడు 18వ వార్డు కౌన్సిలర్ నికిత బిట్ల ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువా వేసి పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. కౌన్సిలర్ బిట్ల నిఖిత ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ కౌన్సిలర్లు సజ్జి, నర్సింలు, మిలిగిరిపేట సర్పంచ్ షాబుద్దీన్, కలీమ్ ఖురేషి, విష్ణువర్ధన్ రెడ్డి, వసీం భాయ్, కోడూరు శరత్ చంద్ర, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర్ మార్కండేయ మందిర చైర్మన్ వెంకన్న బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాజేద్, విజయ్, నరసింహ యాదవ్, సిద్ధూ, మోయిజ్, శ్రీను, దిలీప్, జీవన్, వరుణ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాపీ హోలీ

### -రంగులు చల్లుకుని కేరింతలు కొట్టిన చిన్నారులు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో చిన్నారులు హోలీ పండుగను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండగ విశిష్టత ఏంటో తెలియని ఆ చిన్నారులు ఉదయం నిద్ర లేవగానే రంగులతో హోలీ ఆడేందుకు సంబరపడ్డారు. బకెట్లలో రంగుల నీరు కలిపి కలర్ వాటర్ ఫైర్ గన్స్, వాటర్ బెలూన్స్ వంటి వాటితో ఒకరిపై మరొకరు ఫైర్ చేసుకుంటూ రంగులు చల్లుకున్నారు. దారిన వెళ్లే వారికి రంగులు వేస్తామంటూ ముచ్చట పడుతూ రంగులు చల్లారు. పెద్దవారి కంటే చిన్న పిల్లలే రంగులు చల్లుకుని తమ ఐక్యతను చాటుకుంటూ ఆటవిడుపుతో హ్యాపీ హోలీ అంటూ సంబరాలు జరుపుకోవడం విశేషం. కార్యక్రమంలో కుట్టి, యశస్విని, చిన్నారి, సహస్ర (స్వీటీ) అక్షిత్, అభి, తనూజ్ యాదవ్ (బబ్బు) కిక్కి, బన్నీ, బబ్బు, మిల్కీ పండు, నేహా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 3

హోలీ పర్వ దినాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. వీధులన్నీ హరివిల్లులను తలపించాయి. మనుషులు, వాహనాలు, రహదారులు సైతం రంగుల మయమయ్యాయి. ఉదయం నుంచే ఉరకలేసిన ఉత్సాహంతో వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధుల్లోకి వచ్చారు. కుర్ర కారు హుషారుగా బైకులపై షికారు చేస్తూ రంగులను చల్లుకున్నారు చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఎంతో ఆనందంగా పండుగ జరుపుకున్నారు. జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో ఆడకుండా సేంద్రియ రంగులతో పలువురు హోలీ జరుపుకున్నారు.

యువతీ, యువకులు ఆటపాటలతో రంగుల హరివిల్లులో స్నేహితులతో, కుటుంబాలతో కలిసి ఈ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.



## హోలీ పండుగలు రంగుల్లో చల్లుకోవడం వెనక పురాతన, ఆధ్యాత్మిక, శాస్త్రీయ కారణాలు

హోలీ పండుగలు రంగుల్లో చల్లుకోవడం వెనక పురాతన, ఆధ్యాత్మిక, శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. ఇది భక్తి, ప్రేమ, వసంత్ ఉత్సవాన్ని చూసి ఇస్తుంది. అని వేద పురాణాలు చెప్తున్నాయి. . పురాణ కారణాలు: . కృష్ణుడు రాధికను రంగు పూసిన సంఘటన నుంచి ఈ ఆచారం అనేది ప్రారంభమైంది. యశోద తల్లి రాధా ముఖంపై రంగు పూసి ఆటలాడడం ద్వారా ఈ సాంప్రదాయం ప్రారంభమైంది. వసంత రుతువులలో చెట్లు చిగురించి పూలు పూస్తాయి. ఈ పువ్వులను సేకరించి రసం తీసి ఆ రసం తోనే హోలీ పండుగను రంగులతో ఒకరి పైన ఒకరు చల్లుకుంటారు. ఈ పువ్వులో సహజంగా ఔషధ మొక్కలు పసుపు, మోదుగ పువ్వులు, ఆకుల నుంచి రంగులు తయారు చేసుకొని చల్లుకోవడం వలన ఎటువంటి వ్యాధులు రావని మాజీ ఎంపీటీసీ అనిత రామ గౌడ్ ,తో పాటు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాసోట్టి సుభాష్, తో పాటు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని చాలా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. మాజీ ఎంపీటీసీ అనిత రామ గౌడ్ మాట్లాడుతూ ఒక్కొక్క రంగు ఒక్కొక్క భావాన్ని సూచిస్తుంది అని తెలియజేశారు. టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రాసోటి సుభాష్, మాట్లాడుతూ రంగులు అనేది ఒక్కొక్కటి దాన్ని వివరణ గురించి తెలుపుతాయని తెలియజేశారు. ఆకుపచ్చ రంగు ప్రకృతిని గురించి తెలియజేస్తారని తెలియజేశారు. ఎరుపు రంగు అనేది ప్రేమ గుర్తుగా తెలియజేస్తాది అని అన్నారు. గొల్లకృష్ణ (ఎమ్మెల్యే కృష్ణగా పిలుస్తారు) ఈయన మాట్లాడుతూ పురాతనంలో సహజంగా రంగులు వాడేవారు. కాబట్టి రసాయన రంగులు వాడితే చర్మానికి, కళ్ళల్లో పడితే హానికరం అని తెలియజేశారు. ఈ హోలీ పండుగ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఆటపాటలతో డీజే పాటలతో డాన్స్ ప్రోగ్రాంలతో చాలా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు.

# హోలీ శుభాకాంక్షలు

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 3



హిందూ బంధువులందరికి హోలీ శుభాకాంక్షలు తెలిపాన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్హోలీ పండుగ సందర్భంగా తమ నివాసనికి విచ్చేసిన వారితో రంగులు చాలుకొని శుభాకాంక్షలు తెలిపారు హోలీ పండుగ ప్రజల జీవితాలు సుఖ సంతోషం తో ఉండాలని రంగుల మయంగా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నక్కల కిష్టయ్య బంటు ప్రవీణ్ కొమ్ము అంత్తయ్య బంటు శివ బంటు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి మృతి

## జైపాల్ యాదవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, పొల్యూషన్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, పలువురు నేతలు

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 03:

కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ మాతృమూర్తి మంగమ్మ (90) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. కడ్తాల్ మండలంలోని చల్లంపల్లి గ్రామంలో మంగమ్మ తుది శ్వాస వదిలారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ




సింగ్, కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ లు చల్లపల్లి గ్రామానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ను పరామర్శించి, మంగమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, టీఆర్ ఎస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సాంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు





## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు
## నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలు
## హోలీ పండుగ రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
## జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 3

మహబూబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ శాఖ, హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు. హోలీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు

**డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు**

పండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

**నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలు**

ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల



వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోలీ పండుగను సురక్షితంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం



దేవరుప్పుల నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 3

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలోని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్



అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ దేవా శాఖ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ వానకొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో తలంబ్రాల ఉత్సవాలు, శ్రీ వానకొండయ్య లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం భక్తి జ్వాలల మధ్య ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాసంపల్లి భాస్కర్, ఉపాధ్యక్షుడు కాడబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాముకుంట్ల సుక్కయ్య, కోశాధికారి భాషపాక పరశురాములు, కార్యదర్శి సంపంగి యాకరాజు, సభ్యులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, వార్డ్ సభ్యుల పాల్గొన్నారు.